ప్రపంచ పుస్తక దినోత్సవం

విశాలాంధ్ర - తెర్లాం : తెర్లాం శాఖా గ్రంధాలయంలో మంగళవారం ప్రపంచ పుస్తక దినోత్సవం సందర్భంగా పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం స్థానిక మండల విద్యాశాఖ అధికారి.జే.త్రినాథరావు మరియు ఎం ఈ ఓ -2 జీ.అప్పారావు మాట్లాడుతూ ఈ పుస్తక దినోత్సవం యునెస్కో వారు గురిస్తూ 1955 లో ఏప్రిల్ 23 తేదీ న ప్రపంచ పుస్తకదినోత్వం గుర్తించారు అని తెలియ జేశారు. విద్యార్థుల చే జీవిత చరిత్రలు, బాల మిత్ర కథలు, నీతి కథలు విద్యార్థులచే కావలసిన క్లాసు పుస్త కాలు చదివించడం జరిగింది. ఈ కార్య క్రమా నికి 5వ అంగన్వాడీ టీచర్ వై.శ్రీదేవి, విద్యా ర్థులు పాల్గొన్నారు అని స్థానిక గ్రంధాలయ అధికారి సి.హెచ్.కృష్ణ మూర్తి తెలిపారు.

నా ఇంటిని రూ.50 కోట్లతో కట్టానంటున్నారు రూ.20 కోట్లకు తీసుకుంటారా?

- తెలుగుదేశం నాయకులకు ఎమ్మెల్యే కడుబండి సవాల్
- పచ్చి అబద్దాలు చెప్పిన టీడీపీ నేతలకు దేవుడు శిక్షించక తప్పదు.!
- గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చని చంద్రబాబు, టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కోళ్ల మాపై విమర్శలు చేయడం అర్ధరహితం
- విలేకరుల సమావేశంలో వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కడుబండి శ్రీనివాసరావు

విశాలాంధ్ర - శృంగవరపుకోట : ఎస్.కోటలో టీడీపీ సోమవారం సాయంత్రం నిర్వహించిన బహిరంగ సభలో ఆ పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు, మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి కొన్ని ఆరోపణలు చేశారని, ఆ ఆరోపణల్లో వాళ్ళు అన్నీ పచ్చి అబద్ధాలు చెప్ప గలుగుతారని నేనైతే ఎప్పుడూ అనుకోలేదని వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కడుబండి శ్రీనివాసరావు విస్మయం వ్యక్తం చేశారు. ఎస్.కోటలోని తన క్యాంపు కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే శోభ హైమావతి, డీసీసీబీ చైర్మన్ వేచలపు చినరాము నాయుడు, రాష్ట్ర ఫోక్ డైరెక్టర్ వాకాడ రాంబాబు, ఎస్.కోట మండల పార్టీ అధ్యక్షుడు మోపాడ కుమార్ తదితరులతో కలిసి మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ముందుగా తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, మాజీ ఎమ్మెల్యే లలితకుమారి తనపై చేసిన ఆరోపణలను ఎమ్మెల్యే అభ్యర్థి తీవ్రంగా ఖండించారు. ఇక కొత్తవలస శివారులో తాను కట్టుకున్న ఇంటిని నా అత్తవారి ఐదుగురు అన్నదమ్ములకు చెందినదని, బోదల స్వామినాయుడు అందరికీ తెలిసిన వ్యక్తేనని గుర్తు చేశారు. వారు 1969లో కొనుగోలు చేసుకున్న 25 ఎకరాల్లో నేను ఒకొక్కరి నుండి 25 సెంట్ల భూమి కొనుగోలు చేసి ఇంటి నిర్మాణం జరిపానని వెల్లడించారు. 50 ఏళ్ల క్రితం ఎవరో రాజుల ఫ్యామిలీ నుంచి కొనుగోలు చేసిన మావాళ్ల భూమికి ఇప్పుడు ఆ ఫ్యామిలీకి చెందిన ఎవరో వ్యక్తి రెవెన్యూ రికార్డులో దొంగ ఎంట్రీపెట్టి నాపై దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఇక టీడీపీ అధినేత చంద్రబాబుకి తెలియక నేను కట్టిన ఇల్లు కబ్జా భూమి అనడంలో అతిశయోక్తి లేదని..కానీ చెప్పిన వారికి బుద్ధి ఉండాలి కదా అంత పచ్చి అబద్ధాలు చెప్పడం అనేది తగదన్నారు. ఇక ఇల్లు నిర్మాణం రూ.50 కోట్లతో అన్నారని..అయితే అన్నవారికి రూ.25కోట్లు లేదా రూ.20కోట్లకు ఇచ్చేస్తా తీసుకుంటారేమో అడగాలని సవాల్ చేశారు. అలాగే కొత్తవలస మండలం, రెల్లి గ్రామంలో 100 ఎకరాల భూమి నాకు తెలిసిన వాళ్లకు కట్టబెట్టేసానని పచ్చి అబద్ధం చెప్పడాన్ని తప్పుబట్టారు. విమర్శలు చేస్తున్న వారు రెవెన్యూ రికార్డులను చూసుకోవాలని హితవుచెప్పారు. నేను ఈ నియోజకవర్గానికి 2018లో వచ్చా..వారు 2012 సంవత్సరంలో భూమి కొనుగోలు చేసుకుని 2013లో ల్యాండ్ కన్వర్షన్ చేసుకున్నారని స్పష్టం చేశారు. ఇంత పచ్చి అబద్ధాలు ఎలా మాట్లాడతారంటూ ఎమ్మెల్యే అభ్యర్థి కడుబండి ప్రశ్నించారు.

- ఎస్.కోట నియోజకవర్గం విజయనగరం జిల్లాలో ఉంచాలని నేను లేఖ రాసానని నిరూపిస్తారా?

ఇంత పచ్చి అబద్ధాలు చెబుతున్న వారు దేవుడు లేడు.. శిక్షించడని అనుకుంటున్నారా? తప్పుడు ఆరోపణలు చేసిన వారికి కాళ్ళు, చేతులు లేదా నోరు పడిపోయేలా దేవుడు శిక్షించక తప్పదన్నారు. ఎందుకంటే ఎస్.కోట నియోజకవర్గం విజయ నగరం జిల్లాలో ఉంచాలని నేను లేఖ రాసానని మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి నాపై తప్పుడు ఆరోపణలు, పచ్చి అబద్ధాలు చెప్పడాన్ని తీవ్రంగా ఖండించారు. ఇప్పటికైనా పచ్చి అబద్ధాలు చెప్పిన క్షమించమని మీరు దేవుడిని ప్రార్థించకపోతే నిజంగానే కాళ్ళు, చేతులు, నోరు పడిపోతాయని ఎమ్మెల్యే అభ్యర్థి కడుబండి హెచ్చరించారు. దేవుడు లేడనుకున్న వారే ఈ స్థాయిలో పచ్చి అబద్ధాలు చెప్పగలుగుతారని దుయ్యబట్టారు.

- మీరు ఏం చేస్తారో చెప్పకుండా ఎదుటివారిపై బురద జల్లడం తగదు..

నియోజకవర్గంలో ఉన్న 4 లక్షల మంది జనాభాలో 2.20 లక్షల ఓటర్లు ఉన్నారని, అలాగే రాష్ట్రంలో 1.25 కోట్ల ఓటర్లు ఉన్నారని వారికి ఏం మంచి చేస్తామో చెప్పకుండా నియోజకవర్గంలో పోటీ చేస్తున్న ఎదుటి వారిపై బురదజల్లి పోతే ఒక పని అయిపోతుందనే తీరులో వెళ్లే విధానాన్ని తప్పుబట్టారు. ఇక మా అత్తవారి తరపు వారు లలితకుమారికి బంధువులే అవుతారని, 50 ఏళ్లుగా వాళ్ళ ఆస్తిపాస్తులు ఏమిటన్నవి వారికి తెలియవా అని కడుబండి ప్రశ్నించారు. అలాగే ప్రజాసేవ చేసేందుకు వచ్చిన వారిలా కాకుండా క్రిమినల్స్ వలే ఉన్నవి లేనివి ఎదుటి వారిపై అనేసి ఎన్నికలకు వెళ్దామంటే శృంగవరపుకోట నియోజకవర్గ ప్రజలు క్షమించరని హెచ్చరించారు. 10 సంవత్సరాలు పాటు ఎమ్మెల్యేగా పనిచేసిన కోళ్ల ఎప్పుడైనా ఇంటింటికీ వెళ్లి ప్రజలను ప్రభుత్వం నుండి అందుతున్న పథకాలు ఏంటి? ఇంకా ఏమి కావాలని అడిగిన బాపతు ఉందా అని ఎద్దేవాచేశారు. నేను నియోజకవర్గంలో ఉన్న ప్రతి ఇంటిని సందర్శించి వారి బాగోగులు, అందుతున్న పథకాలు ఇవి..ఇంకా అందాల్సిన పథకాలు ఏమైనా ఉన్నాయా అని అడిగి మరి పనులు చేసి పెట్టిన తీరును వివరించారు. అలాగే గిరిజన గిరిశిఖర గ్రామాలైన మారిక, పల్లపుదుంగాడ వంటి వాటికి రోడ్ల నిర్మాణ పనులు మంజూరు చేయించిన విషయాన్ని గుర్తు చేశారు. అలాగే నియోజకవర్గంలో 10 వేల మందికి ఇళ్ల స్థలాలు మంజూరు చేయించా మన్నారు. ఎస్.కోటలో 27 ఎకరాల్లో స్వయంగా లేఅవుట్ వేయించి 1100 వందల మందికి ఇళ్లు మంజూరు చేయించామని, సుమారు 500ల మంది ఇళ్ల నిర్మాణాలు జరుపుకున్న విషయం మీకు తెలియదా అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఏమీ చేయక..ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ఇప్పుడు అది చేస్తాం, ఇది చేస్తామంటూ టీడీపీ అధినేత చంద్రబాబు, మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి చెప్పడాన్ని తప్పుబట్టారు. ఎన్నికల సమయంలో జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీల్లో 99శాతం నెరవేర్చి మళ్లీ ప్రజల ముందుకు వస్తున్నారు. మీరు 2014-2019 టీడీపీ ప్రభుత్వంలో మ్యానిఫెస్టోను బుట్టదాఖలా చేశారని, మళ్లీ ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని ప్రజల వద్దకు వస్తున్నారో చెప్పాలని, ఇలాంటి నేతలకు ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమని ఎమ్మెల్యే అభ్యర్థి కడుబండి హెచ్చరించారు. ఇక వైఎస్సార్సీపీ గెలిస్తే విశాఖలో సీఎంగా జగన్మోహన్ రెడ్డి ప్రమాణం చేస్తారని, అదే టీడీపీ అయితే అమరావతి తప్పదని స్పష్టం చేశారు. అలాగే విశాఖ మన నియోజకవర్గానికి దగ్గరగా ఉందని..ఇక్కడి యువతకు ఉద్యోగావకాశాలు వస్తాయని, అలాగే బొడ్డవర వద్ద జిందాల్ కోసం సేకరించిన 1100 ఎకరాల భూముల్లో చిన్న మధ్యతరహా పరిశ్రమలు నెలకొల్పి ఉద్యోగాలు కల్పిస్తామని కడుబండి వ్యాఖ్యానించారు. మాజీ ఎమ్మెల్యే శోభ హైమావతి మాట్లాడుతూ టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు ఏం చేయని వాళ్ళు ఇప్పుడు లేనిపోని హామీలతో వస్తున్నారని, మీ మాటలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. డీసీసీబీ చైర్మన్ వేచలపు చినరామునాయుడు మాట్లాడుతూ టీడీపీ పోలవరం జలాశయం గురించి మాట్లాడటాన్ని తప్పుబట్టారు. టీడీపీ హయాంలో రైవాడ, తాటిపూడి జలాశయం నీటిని ఇక్కడి రైతుల సాగుకు విడిచిపెట్టేలా చూడాలని అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి పదే పదే తీసుకెళ్తే కల్లబొల్లి మాటలతో తప్పించుకున్న తీరును వివరించారు. ఇక ఈ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగిందని, మళ్లీ గెలవబోయేది కూడా మేమేనని వెల్లడించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఫోక్ డైరెక్టర్ వాకాడ రాంబాబు, వైస్ ఎంపీపీ పినిశెట్టి వెంకటరమణ, మండల పార్టీ అధ్యక్షుడు మోపాడ కుమార్, వైసీపీ నేతలు కూనిరెడ్డి వెంకటరావు, కృష్ణాపురం సర్పంచ్ యామినీదేవి తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు రూ.10 లక్షలు వడ్డీ లేని రుణాలు....!

విశాలాంధ్ర - గజపతినగరం,బొండపల్లి : టిడిపి, జనసేన, బిజెపి కూటమి అధికారంలోకి వస్తే డ్వాక్రా అక్కచెల్లెమ్మల కు పది లక్షలు రూపాయలు వరకు వడ్డీ లేని రుణాలు ఇవ్వడం జరుగుతుందని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు స్పష్టం చేసారు. గజపతినగరం నియోజక వర్గం బొండపల్లి లో జరిగిన మహిళా ప్రజాగళం సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రం లో వెలుగు ద్వారా మహిళల కు రుణాలు మంజూరు చేసి ఆర్థిక సమృద్ధిని పెంపొందించినది తెలుగుదేశం ప్రభుత్వమేనని అన్నారు. 2019వ సంవత్సరం లో డ్వాక్రా మహిళలకు ఒకొక్కరికి పది వేలు పసుపు కుంకుమ రూపంలో రూపాయలు చొప్పున అందించడం జరిగిందన్నారు. ఐదేళ్ళ వైసిపి పరిపాలనలో జగన్మోహన్ రెడ్డి నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలెండర్ ప్రకటించారా అని చంద్రబాబు ప్రశ్నించారు. యువత గంజాయికి అలవాటు పడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని దీనికి వైసిపి ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకుంటుందని ఆయన విమర్శించారు. రాష్ట్రం లో ఐదేళ్ళ లో మహిళల పై యాభై శాతం దాడులు జరిగాయని, అలగే వేదింపులు పెరిగాయని చంద్రబాబు ఆరోపించారు. సైకో పరిపాలన నుండి రాష్ట్రాన్ని విముక్తి చేయడానికి ప్రతి మహిళా కంకణం కట్టుకోవాలని చందబాబు పిలుపునిచ్చారు. రాష్ట్రం లో నిత్యావసర ధరలు విపరీతంగా పెరిగిపోయాయని వాటి అరి కట్టడంలో ప్రభుత్వం విఫలమైందని ఆయన ఆరోపించారు. కూటమి అధికారం లోకి వస్తే ఖర్చులు తగ్గించి ఆదాయాన్ని పెంచి సంపదనను సృష్టించి జీవన ప్రమాణాలను పెంచుతామని హామీ ఇచ్చారు. మహిళలకు పదకొండు రకాల ఉచిత వైద్య పరీక్షలు అందించామని, మహిళలు ఆత్మ గౌరవం కోసం మరుగు దొడ్లు నిర్మించామని గుర్తు చేసారు. కూటమి అధికారమలోకి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తో పాటు ఏడాదికి మూడు గ్యాస్ సిలెండర్లు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని చంద్రబాబు ప్రకటించారు. ఎంపి అభ్యర్థి కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యే అభ్యర్థి కొండపల్లి శ్రీనువాస్ ను గెలిపించాలని చంద్రబాబు కోరారు. ఈ సభలో మాజీ కేంద్రమంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు, గజపతినగరం మాజీ ఎమ్మెల్యే కొండపల్లి అప్పల నాయుడు, విజయనగరం పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు కిమిడి నాగార్జున, ప్రోగ్రామింగ్ కమిటీ అధ్యక్షులు పెందుర్తి వెంకటేష్ , నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ మర్రపు సురేష్, బిజెపి ఇంచార్జ్ రెడ్డి పావని, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అడవి పంది దాడిలో ఇద్దరు ఫారెస్ట్ సిబ్బంది, ఒక గొర్రెల కాపరికి గాయాలు

ఫారెస్ట్ సిబ్బందిని ఎస్.కోట ఆసుపత్రికి, గొర్రెల కాపరిని విజయనగరం తరలింపు

విశాలాంధ్ర - శృంగవరపుకోట : అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం శివ లింగ పురం ఫారెస్ట్ ఏరియా సమీపంలో ప్లాం టేషన్ వర్క్ చేస్తుండగా ఫారెస్ట్ సిబ్బందిపై అడవి పంది ఒక్కసారిగా దాడి చేసింది. దాడిలో గాయపడ్డ వారిని శృంగవరపు కోటలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వీరిలో ఫారెస్ట్ సిబ్బంది ఏ.దేముడు, బి.సురేష్ స్వల్ప గాయాలు కాగా గొర్రెల కాపరి డి.వెంకట రావుకి తీవ్ర గాయాలు కావడంతో విజయనగరంలోని సర్వజన ఆసుపత్రికి తరలించారు.

నల్ల మారమ్మ తల్లిని దర్శించుకున్న గురాన అయ్యలు దంపతులు

విశాలాంధ్ర - విజయనగరం రూరల్ : బాబామెట్ట డబుల్ కాలనీలో కొలువైన శ్రీ నల్లమారమ్మ తల్లి పండగ మహోత్సవంలో జనసేన నేత గురాన అయ్యలు దంపతులు పాల్గొన్నారు. అమ్మవారిని దర్శిం చుకుని పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ పెద్దలు సాధర స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందజేశారు.

ఎస్కోట కాంగ్రెస్ అభ్యర్థిగా డా. తిరుపతి ఖరారు

పీసీసీ చీఫ్ షర్మిల నుంచి బి.ఫాం అందుకున్న తిరుపతి

విశాలాంధ్ర - జామి, శృంగవరపుకోట : శృంగవరపుకోట అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఈఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రముఖ వైద్యులు డా. గేదెల తిరుపతి పోటీ చేయ నున్నారు. ఈ మేరకు ఆయనకు పీసీసీ చీఫ్ వైఎస్.షర్మిల మంగళ వారం బిఫాం అందజేసారు. దీంతో ఎన్నో రోజులుగా ఉత్కంఠగా మారిన కాంగ్రెస్ అభ్యర్థి ఎవరనే అంశానికి పూర్తిగా తెరపడింది. డా. గేదెల తిరుపతి జిల్లా కేంద్రమైన విజయనగరంలో క్లినిక్ ద్వారా అనేకమంది నిరుపేదలకు వైద్య సేవలను అందిస్తున్నారు. అలాగే ఆయన సొంతమండలమైన జామిలోని, ఆయన స్వగ్రామం అలమండలో అనేక సేవా కార్యక్రమాలను చేపడుతున్నారు. అలమండ ప్రభుత్వ ఉన్నత పాఠశాల లలో ప్రతీఏటా పదోతరగతిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రోత్సాహకాలను అందజేస్తున్నారు. తన తండ్రి గేదెల సన్నిబాబు పేరున సుగర్ వ్యాధి గ్రస్తులకు ప్రత్యేక రైస్‌ను అందజేస్తున్నారు. ఇక ఆయన రాజకీయ చరిత్ర చూస్తే గతంలో ఎస్కోట నియోజకవర్గంనుంచి తెలుగుదేశం పార్టీ తరుపున పోటీ చేసే స్థాయిలో ఉండేవారు. టిక్కెట్‌ను చివరి నిమిషంలో కోళ్ళ లలితకుమారికి కేటాయించడంతో అప్పటినుంచి ఆయన టీడీపీకి దూరమయ్యారు. అలాగే టీడీపీలో ఎమ్మెల్సీకి ప్రయత్నాలు చేసారు. ఆర్థికంగానే గాకుండా నియోజకవర్గంలో అనేక బందుగణం, స్నేహితులు, శ్రేయోబిలాషులు, అభిమానులు కూడా డా. తిరుపతికి ఉన్నారు. మండలంలోని అలమండతోపాటు పరిసర ప్రాంతాలలో ఆయనకు గట్టి పట్టు ఉందనే విషయం అందరికీ తెలిసిందే. ఇదిలా వుండగా టిక్కెట్ ప్రకటించడంతో తదుపరి తన నామినేషన్ ప్రక్రియపై డా. తిరుపతి దృష్టి సారించారు.

నామినేషన్ దాఖలు చేసిన రాజాం కాంగ్రెస్ అభ్యర్థి రాజువర్ధన్

మద్దతుగా పాల్గొన్న జిల్లా సీపీఐ నాయకులు

విశాలాంధ్ర - రాజాం : రాజాం నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కంబాల రాజ వర్ధన్ మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. ఆయన వెంట సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నాగ భూషణం, రాజాం నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి ఉల్లాకుల నీలకంఠేశ్వర యాదవ్, సహాయ కార్యదర్శి కనకరాజు, యండ మూరి కృష్ణ పాల్గొన్నారు. ముందుగా పాలకొండ రోడ్డులో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, అనంతరం కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులతో ర్యాలీగా వెళ్లి తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందజేశారు. ఈ సందర్భంగా రాజవర్ధన్ మాట్లాడుతూ.. పేదల పక్షాన పోరాడే పార్టీ కాంగ్రెస్ అని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం షర్మిలమ్మ ద్వారా వస్తుందని అన్నారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో నాతో పాటు పాల్గొన్న సీపీఐ పార్టీ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్క నాయకులకు,కార్యకర్తలకు, అభిమానులకు నా యొక్క అభినందనలు తెలియపరుస్తున్నానని తెలిపారు.

పలు గ్రామాల్లో నేడు కోండ్రు ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర - వంగర : మండలంలో నేడు బుధవారం నాడు రాజాం నియోజక వర్గతెలుగు దేశం పార్టీ అభ్యర్థి కోండ్రు మురళీమోహన్ ఎన్నికల ప్రచారంలోపాల్గొ నున్నారు. ఉదయం వీవీ ఆర్ పేట,పెదరాజుల గుమ్మడ, చినరాజుల గుమ్మడ, బంగారు వలస, కొప్పర వలస, తలగాం, కొత్తవలస, కొప్పర గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొనున్నారు.ఈ మేరకు మండల తెలుగుదేశంపార్టీ నాయకులు తెలిపారు.

చీపురుపల్లి అసెంబ్లీ పరిధిలో నాలుగవ రోజు మూడు నామినేషన్లు

విశాలాంధ్ర - చీపురుపల్లి : చీపురుపల్లి అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తుమ్మగంటి సూర్యనాయుడు తన నామినేషన్ పత్రాన్ని మంగళవారం దాఖలు చేశారు. మంగళవారం ఉదయం 11 గంటల సమయంలో ఆర్వోడి శాంతి నాకు నాలుగు సెట్ల నామినేషన్ పత్రాలను తుమ్మగంటి సమర్పించారు బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థిగా అర్జీ శివప్రసాద్ తన నామినేషన్ పత్రాలను ఆర్డిఓ మరియు ఎన్నికల రిట ర్నింగ్ అధికారి డి శాంతినకు అందజేశారు. అలాగే చీపురుపల్లి నియోజక వర్గం అసెంబ్లీ స్వతంత్ర అభ్యర్థిగా గుడివాడ షణ్ముఖరావు తన నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా అభ్యర్థుల మద్దతు దారులు ప్రతిపాదికలు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడే వైసీపీ అభ్యర్థి డాక్టర్ తలే రాజేష్ నామినేషన్



విశాలాంధ్ర - రాజాం : రాజాం అసెంబ్లీ నియోజకవర్గానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున ప్రముఖ డాక్టర్ తలె రాజేష్ పోటీ చేస్తున్న విషయం అందరికి తెలిసిందే అయితే పార్టీ అభ్యర్థిగా నామినేషన్ వేసే విషయంపై ఎలక్షన్ కమిషన్ కు పార్టీ యొక్క బీ- ఫామ్ సమర్పించవలసిన నేప థ్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పార్టీ రాజ్యసభ సభ్యులు,రీజనల్ కో-ఆర్డినేటర్ శ్రీ వై.వి.సుబ్బారెడ్డి యొక్క చేతులు మీదుగా బీ- ఫామ్ అందుకోవడం జరిగింది. నేడు 24వ తారీఖున నామినేషన్ వేయడానికి ఏర్పాట్లు చేస్తు న్నాము కావున. ఉదయం 10 గంటలకు శ్రీశ్రీశ్రీ పోలిపల్లి పైడితల్లి అమ్మ వారి దేవస్థానం నందు అమ్మ వారిని దర్శించుకుని, ఆశీర్వాదాలు తీసుకొని అక్కడి నుండి ర్యాలీగా మెయిన్ రోడ్డు నుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు వెళ్ళబడును. కావున ఈ నామి నేషన్ కార్యక్రమానికి నాయకులు, పార్టీ కార్య కర్తలు, అభిమానులు ప్రతి ఒక్కరు విచ్చేసి నన్ను ఆశీర్వదించ వలసిందిగా మనస్ఫూర్తిగా కోరు కుంటున్నానని రాజేష్ తెలియజేశారు.

ప్రజాగళం విజయవంతం చేయండి

విశాలాంధ్ర - విజయనగరం అర్బన్ : టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు , జనసేన అధినేత పవన్ కళ్యాణ్ 24 న సాయంత్రం 5 గంటలకు విజయనగరం కలెక్టరేట్ జంక్షన్‌లో నిర్వహించు "ప్రజాగళం" బహిరంగ సభ ను విజయవంతం చేయాలని, అధినేతల సందేశం వినడానికి విజయనగరం ప్రజలు ఎదురు చూస్తున్నారని మంగళవారం అశోక్ గారి బంగ్లాలో ఉమ్మడిగా ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో టిడిపి జనసేన బీజేపీ కూటమి విజయనగరం శాసనసభ అభ్యర్థి పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలవలస యశస్విని బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ ఇమంది సుధీర్ అన్నారు. ఈ భారీ బహిరంగ సభకు విజయనగరం నియోజకవర్గం లో తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీ ల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉమ్మడిగా విజ్ఞప్తి చేసారు. అనంతరం ఐ.వి.పి. రాజు మాట్లాడుతూ పొలిట్ బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్ గజపతి రాజు మరియు తెలుగుదేశం- జనసేన - బీజేపీ కూటమి విజయనగరం శాసనసభ అభ్యర్థి పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు ఆధ్వర్యంలో నిర్వహించు ఈ భారీ బహిరంగ సభను దిగ్విజయం చేయాలని కోరారు. అదే విధంగా 24వ తేదీన నామినేషన్ కార్యక్రమం ఉన్నందున ఉదయం 8 గంటల నుండి 9.30 గంటల వరకు అశోక్ గారి బంగ్లాలో మన అభ్యర్థి పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు వారి తల్లిదండ్రులు మరియు పెద్దలు, పార్టీ కార్యకర్తలు నుండి ఆశీర్వాదం తీసుకోవడం జరుగుతుందని అనంతరం ఉదయం 9.30 గంటలకు బయలుదేరి ఎమ్మెల్యే అభ్యర్థి త్వానికి నామినేషన్ దాఖలు చేయడానికి విజయనగరం మండల తహసీల్దార్ కార్యా లయానికి వెళ్తారని, ఈ నామినేషన్ కార్యక్రమం నిరాడంబరంగా నిర్వహించడం జరుగుతుందని తెలియజేసారు. ఈ పత్రికా సమావేశంలో తెలుగుదేశం, జనసేన బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

అంజనీ పుత్ర చిరంజీవి వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో 'చలివేంద్రం' ప్రారంభం

విశాలాంధ్ర - విజయనగరం రూరల్ : అంజనీ పుత్ర చిరంజీవి వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగావారం ఉదయం స్థానిక 42వ డివిజన్, అయ్యన్నపేట జంక్షన్ వద్దనున్న ఎస్సి, బీసీ కాలనీలో మజ్జిగ చలివేంద్రాన్ని క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు త్యాడ రామకృష్ణారావు(బాలు), క్లబ్ కార్యదర్శి పిడుగు సతీష్ నిర్వహించారు.ఈ చలివేంద్రాన్ని ముఖ్య అతిథిలుగా హాజరైన వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 102 మాజీ గవర్నర్, క్లబ్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ ఎ.ఎస్. ప్రకాశరావు మాష్టారు, ఆరికతోట తిరుపతిరావు, శ్రీ సాయి కృష్ణా వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు తాడ్డి ఆదినారాయణ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా క్లబ్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ ఎ.ఎస్.ప్రకాశరావు మాష్టారు,మరో గౌరవ అధ్యక్షులు ఆరికతోట తిరుపతిరావు, తాడ్డి ఆదినారాయణ మాట్లాడుతూ అంజనీ పుత్ర చిరంజీవి వాకర్స్ క్లబ్ సేవలు అభినందనీయమని, ప్రజల వేసవి తాపాన్ని తీర్చేందుకు ఇటువంటి సేవా కార్యక్రమాలు ఎంతగానో సహాయపడతాయని అన్నారు. మొదటిరోజు చలివేంద్రానికి దాతలుగా డిస్ట్రిక్ట్ 102 గవర్నర్ జామి నారాయణ స్వామి, గేదెల సాయి కుమార్ సహకరించిన ఈ కార్యక్రమంలో సీనియర్ వాకర్స్ ఉద్యమ కారులు కోట్ల సత్యనారాయణ,సీనియర్ సభ్యులు యాగాటి నలమహారాజు, రాజేష్,శ్రవణ్ కుమార్, అప్పన్న, తదితర సభ్యులు పాల్గొన్నారు

సీతంలో 'వరల్డ్ బుక్ అండ్ కాపీరైట్ డే-2024' వేడుకలు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం కళాశాలలో ప్రపంచ పుస్తక, కాపీ రైట్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.పఠనాన్ని ఒక వ్యసనంగా మార్చుకోండి, మీ వ్యసనాన్ని ప్రజలకు చూపించండి మరియు భావవ్యక్తీకరణతో ఉండండి" అని వైజాగ్‌లోని వలితా టెక్నాలజీస్ నుండి ట్రైనర్ డాక్టర్.ఎం.గణేష్ కుమార్ తెలిపారు. సీతమ్‌లో జరిగిన ప్రపంచ పుస్తక కాపీ రైట్ దినోత్సవం"కి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పుస్తక పఠనం ప్రాముఖ్యతపై విద్యార్థులతో మాట్లాడారు. ఏ రంగం లోనైనా పాఠకులే లీడర్లని అన్నారు. ముఖ్యంగా రీడింగ్ కాంప్రహెన్షన్‌లో పరీక్షల్లో విజయం సాధించ డానికి మరియు బాగా గుర్తుపెట్టుకోవడానికి అతను కొన్ని పఠన పద్ధతులను పంచుకున్నారు. ఈ సందర్భంగా అతను వివిధ. రకాల పఠన పద్ధతులను విద్యార్థులకు వివరించారు. సీతమ్ డైరెక్టర్ డా.ఎం.శశిభూషణ రావు మాట్లాడుతూ చదవడం వల్ల కలిగే ప్రయోజనాలను తెలిపారు. విద్యార్థులు లైబ్రరీలో ఎక్కువ సమయం వెచ్చించి మంచి భవిష్యత్తుకు ఉపయోగపడే పుస్తకాలను చదవమని తెలిపారు.విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం సీతమ్ ప్రిన్సిపాల్ డాక్టర్ డివి రామమూర్తి. సరస్వతీ దేవిని ప్రార్థించారు. విజయవంతమైన జీవితాన్ని గడపడానికి అన్ని రకాల జ్ఞానాలను ప్రసాదిస్తుందని ఆయన అన్నారు. వైస్ ప్రిన్సిపాల్ (అడ్మిన్) డాక్టర్ టీడీవీఏ నాయుడు, విద్యార్థులు మొబైల్ రీడింగ్ కంటే మాన్యువల్ రీడింగ్‌ను అలవర్చుకోవాలని కోరారు.డా.కె.శ్రీలత, ప్రథమ సంవత్సర విగాధిపతి, చదవడంపై జీవితాన్ని మార్చే కొన్ని సూక్తులు చెప్పారు. సీతమ్ లైబ్రేరియన్ డా.ఎల్.సత్యవతి, లైబ్రరీని ఎలా సమర్థ వంతంగా ఉపయోగించాలో విద్యార్థులందరికి వివరించారు.ఈ సందర్భంగా వివిధ పోటీల్లో విజేతలకు ముఖ్యఅతిథి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ప్రత్యేక పుస్తక సమీక్ష సెషన్ నిర్వహించబడింది మరియు విద్యార్థులు మరియు అధ్యాపకులకు బహు మతి ప్రధానం చేశారు. ముఖ్య అతిథి ని సీతం కళాశాల యాజమాన్యం ఘనంగా సత్కరించింది. ఈ కార్యక్రమంలో ప్రథమ సంవత్సర విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సైకిల్ గుర్తుకు ఓటేసి టీడీపీ మద్దతుగా నిలవండి : ఎమ్మెల్యే అభ్యర్థి బేబినాయన

విశాలాంధ్ర - బొబ్బిలి : మే 13న జరగనున్న 2024 సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి బిజెపి జనసేన కూటమి ప్రభుత్వం ఏర్పాటుకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే గా తనను ఎంపీగా కే అప్పల నాయుడు ను గెలిపించాలని నియోజక వర్గం తెలుగుదేశం-జనసేన-బిజెపి పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఆర్ వి ఎస్ కే కే రంగారావు (బేబినాయన) పిలుపు నిచ్చారు. మంగళవారం 2024 సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణం రామన్నదొరవలస గిరిజన గ్రామంలో తెలుగుదేశం-జనసేన-బిజెపి పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బేబినాయన గడప గడపకి వెళ్లి సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని చేపట్టిన ఎన్నికల ప్రచారానికి విశేష స్పందన లభించింది.ఈ ప్రచార కార్యక్రమంలో మల్లంపేటకు చెందిన 25వ వార్డు కౌన్సిలర్ కళ్యంపూడి.లక్ష్మి ,కౌన్సిలర్ ప్రతినిధి కళ్యంపూడి.సత్యనారాయణ ,మాజీ కౌన్సిలర్లు పోల.జనార్ధనరావు ,పోల.గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సొంత నిధులతో మంచి నీటి బోరు పునరుద్ధరణ

విశాలాంధ్ర - పూసపాటి రేగ : మండల కొవ్వాడ గ్రామంలో నిరుపయోగంగా ఉన్న బోర్ బావిలో మోటర్ బిగించటానికి పంచాయితీ ఖజానాలో నిధులు కొరతతో స్థానిక సర్పంచ్ కోట్ల రఘు గ్రామం లో నీటి ఎద్దడి దృష్ట్యా సొంత నిధులు లక్ష రూపాయలు వెచ్చించి బోరు బిగించి గ్రామానికి త్రాగు నీరు అందించారు. దీనితో గ్రామ ప్రజలు సర్పంచ్ కోట్ల రఘు ను అభినందించారు. ఈ కార్య క్రమంలో సర్పంచ్‌తో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

బొడ్డవలస వైసీపీ నాయకులు జనసేన గూటికి

విశాలాంధ్ర - భోగాపురం : డెంకాడ మండలం నుంచి వైసిపి నాయకులు జనసేన గూటికి చేరారు. బొడ్డవలస పంచాయతీ నుండి డెంకాడ మండలం యూత్ ప్రెసిడెంట్ కోన రామ కృష్ణ, వార్డ్ మెంబెర్లు ఎడ్డు పైడి రాజు, సుంకరి మహేష్, ఎర్ర చంద్ర రావు జనసేన తీర్థం పుచ్చుకున్నారు. వీరికి ముంజేరు క్యాంపు కార్యాలయంలో కూటమి శాసనసభ అభ్యర్థి నాగ మాధవి జనసేన పార్టీ కండువాలు కప్పిపార్టీలోకి ఆహ్వానించారు. డెంకాడ మండలం యూత్ ప్రెసిడెంట్ కోన రామ కృష్ణ మాట్లాడుతూ ఈ ప్రాంతానికి మంచి జరుగుతుందని, మహిళా సాధి కారత, యువతకి ఉద్యోగాలు కల్పించే దిశగా మాధవి అడుగులు వేస్తారని ఆ నమ్మకంతోనే జనసేన లో కలిశామన్నారు. అలాగే వైసీపీ ప్రభుత్వంలో గ్రామం ఎటువంటి అభివృద్ధి జరగలేదని అన్నారు. నిజాయతి పరుడైన పవన్ కళ్యాణ్ ఆశయాలను నిలబెట్టేందుకు లోకం మాధవిని అఖండ మెజారిటీతో గెలిపించుకోవడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామి ఆలయ 6వ వార్షిక బ్రహ్మోత్సవాలు

విశాలాంధ్ర - దత్తిరాజేరు : మండల పరిధిలో గల దత్తి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ విశ్వక్సేన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఆలయ అర్చకులు శ్రీమత్ కందాడ హరికృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో బుధవారం అనగా నేడు 6 వార్షిక బ్రహ్మోత్స వములు జరుగును. ఉదయము 6 గంటలకు 108 కలశాలతో స్వామి వారికి పంచామృత అభిషేకం,8 గంటలకు వెంకటేశ్వర స్వామి వారి శాంతి హోమం, మరియు సంతానం కోరుకునే వారికి గరుడ ప్రసాదం ఇవ్వబడును,9 గంటలకు సారె సమర్పణ, 10 గంటలకు వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణము, అనంతరం అన్నదాన కార్యక్రమం జరుగునుందన్నారు.

శిరికి రిసార్ట్స్‌లో చంద్రబాబును కలిసిన ఎస్.కోట ఎంపీపీ, వైస్ ఎంపీపీలు

విశాలాంధ్ర - శృంగవరపుకోట : శృంగవరపుకోట శిరికి రిసార్ట్స్ లో సోమవారం రాత్రి బహిరంగ సభ అనంతరం టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు నైట్ హాల్ట్ ఉన్నారు. చంద్రబాబుని మంగళవారం ఉదయం మర్యాదపూర్వకంగా ఎమ్మెల్సీ ఇందుకూరి రఘు రాజు భార్య, ఎస్.కోట వైస్ ఎంపీపీ సుధారాజు, ఎంపీపీ సోమేశ్వర రావు, శృంగవరపుకోట సర్పంచ్ జి.సంతోషకుమారి, ఎంపీటీసీలు వాకాడ సింహాచలం, మజ్జి దేవి, ఆదిలక్ష్మి తదితరులు కలిశారు. కాగా ఎంపీపీ, వైస్ ఎంపీపీ, ఎంపీటీసీలను కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కోళ్ల లలిత కుమారి టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుకి పరిచయం చేసారు. పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని చంద్రబాబు నాయుడు కలిసిన నాయకులకు సూచించారు.

మే 13 న వేతనంతో కూడిన సెలవు

విశాలాంధ్ర - విజయనగరం : మే 13 వ తేదిన ఎన్నికల రోజున వేతనంతో కూడిన సెలవు ప్రకటించినట్లు జిల్లా ఉప కార్మిక కమిషనర్ ఎన్.సుబ్రమణ్యం ఒక ప్రకటనలో తెలిపారు. సాదా దుకాణములు మరియు సంస్థలలో పనిచేస్తున్న ఉద్యోగి, కార్మికులకు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి వీలుగా ఆరోజున వేతనంతో కూడిన సెలవును ప్రకటించినట్లు తెలిపారు. ఏదైనా వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక సంస్థ లేదా ఏదైనా ఇతర సంస్థలలో ఉద్యోగం చేస్తున్న ప్రతి వ్యక్తి, శాసనసభ మరియు లోక్ సభ ఎన్నికలలో ఓటు వేయడానికి అర్హులైన ప్రతి వ్యక్తికి, పోలింగ్ రోజున, తప్పనిసరిగా సెలవు మంజూరు చేయాలని స్పష్టం చేశారు. ప్రజాప్రాతినిధ్య చట్టం 1951 లోని సెక్షన్ 135%బీ% (1) ప్రకారం, ఏదైనా యజమాని సబ్ సెక్షన్ (1) లేదా సబ్ సెక్షన్ (2) నిబంధనలను ఉల్లంఘిస్తే, అటువంటి యజమాని జరిమానాతో కూడిన శిక్షార్హులవుతారని తెలిపారు. తేది 13.05.2024 (సోమవారం) పోలింగ్ జరిగే నియోజక వర్గం వెలుపల పనిచేసే రోజు వారీ వేతనం / సాధారణ కార్మికులు కుడా ఓటు వినియోగించు కోవడానికి అర్హులని తెలిపారు. ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 లోని సెక్షన్ 135 (1) ప్రకారం పోలింగ్ రోజున అతని / ఆమె కార్యాలయం మూసివేయబడనప్పటికీ, పోలింగ్ రోజున సెలవు మరియు వేతనాలకు అర్హులని పేర్కొన్నారు. ఈ ఆదేశాలను యజమానులు అందరు పాటించి వారి షాపులు మరియు సంస్థలలో పని చేస్తున్న కార్మికులకు ఎన్నిక రోజున సెలవు మంజూరు చేయాలని ఉప కార్మిక కమిషనర్ ఆదేశించారు.

సీతం ఇంజనీరింగ్ కళాశాలలో మిత్ర్ అప్-స్కిల్ 2024 కార్యశాల

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : స్థానిక గాజులరేగ పరిధి లో గల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో మిత్ర్ అప్-స్కిల్ 2024 కార్యశాల నిర్వహించారు. జెఎన్‌టియు గురజాడ - విజయనగరం మరియు సీతం సహ కారంతో టాటా టిస్కాన్ నిర్వహించిన మిత్ర్ అప్‌స్కిల్ కార్యశాలలో భాగంగా సత్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ ఒక రోజు సుసంపన్న మైన లెర్నింగ్ మరియు స్కిల్ డెవలప్‌మెంట్‌కు ఆతిథ్యం ఇచ్చింది. ఈ కార్యశాలలో పరిశ్రమ నిపుణులు మరియు విద్యావేత్తలు పాల్గొనడం ద్వారా నిర్మాణ రంగంలోని నిపుణులకు సాధికారత కల్పించింది. ఈ కార్యక్రమంలో టాటా టిస్కాన్ సౌత్ హెడ్ సూర్యనారాయణ రెడ్డి, టాటా టిస్కాన్ రిటైల్ రీజినల్ సేల్స్ మేనేజర్ శ్రీ హరి హరపుత్రిరన్, సీనియర్ ఏరియా సేల్స్ మేనేజర్ రమ్య కొడాలి, సేల్స్ మేనేజర్ మనీష్ కుమార్, టాటా టిస్కాన్ బృందానికి నాయకత్వం వహించారు. నిర్మాణ సామగ్రి, సాంకేతికతలు మరియు భద్రతా ప్రోటోకాల్‌ల యొక్క ముఖ్యమైన అంశాలను కార్యశాల లో బోధించారు. సీతం సివిల్ ఇంజినీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ వి.ఎన్.ఎస్. సింధూజ, హాజరైన వారికి బలమైన పునాదిని ఏర్పరచడం మరియు సాంకేతికతలకు సంబంధించిన ప్రాథమిక అంశాలపై వివరించారు. జె ఎన్ టి యు, విజయనగరంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గిరిధర్ కుమార్, రీబార్‌లు, బార్ బెండింగ్ మరియు ప్రాథమిక క్షేత్ర పరీక్ష ల నిర్వహణపై ప్రయోగాత్మకంగా మార్గదర్శకత్వం అందించారు. సీతం సివిల్ ఇంజినీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ జి. గౌతమ్ కుమార్, నిర్మాణ ప్రదేశాలలో కీలకమైన భద్రతా చర్యలపై వెలుగునిచ్చారు, భద్రత మరియు బాధ్యత సంస్కృతిని గూర్చి వివరించారు. సుస్థిరత, ఆధునిక నిర్మాణ పద్ధతులలో పెరుగుతున్న ముఖ్యమైన అంశాలు, నిర్మాణ ప్రాజెక్టులలో పర్యావరణ స్పృహతో కూడిన విధానాల ప్రాముఖ్యతను వివరించారు, సీతం అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎమ్.భార్గవి ప్రసంగించారు. కార్యాశాలలో కాంక్రీట్ మరియు రీబార్‌లపై ఆకర్షణీయమైన ల్యాబ్ ప్రదర్శనలు మరియు ప్రయోగాలను సీతం సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ పి.శరత్ నిర్వహించారు, హాజరైన వారికి అభ్యాస అనుభవాన్ని అందించారు. అనంతరం కార్యశాలకు హాజరైన మేస్త్రీలకు, వారి నిరంతర అభ్యాసం మరియు వృత్తిపరమైన అభివృద్ధి పట్ల వారి నిబద్ధతను గుర్తిస్తూ సర్టిఫికెట్ లు పంపిణీ చేయబడ్డాయి.

శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ వార్షిక మహోత్సవాలలో పాల్గొన్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : గాజులరేగ ఇలవేల్పు శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ వార్షిక మహోత్సవాలలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. 140 సంవత్సరాలుగా పైడితల్లమ్మ, ముత్యాలమ్మ సంబరాలను ఆనవాయితీగా జరుపు తున్నారు. ఈ ప్రాంత వాసులు అందరూ కమిటీగా ఏర్పాటై ఒక సంవత్సరం పైడితల్లమ్మ, మరో సంవత్సరం ముత్యాలమ్మ వార్ల జాతరలను నిరంతరాయంగా జరుపుతూ వస్తున్నారు. ఇదే క్రమంలో ఈరోజు జరిగిన ముత్యాలమ్మ అమ్మవారి వార్షిక ఉత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి ఆలయానికి చేరుకుని ముత్యాలమ్మ వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ సంప్రదాయ ప్రకారం ఆయనకు మర్యాద పూర్వకంగా స్వాగతం పలికారు. పూజల అనంతరం తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లా డుతూ గాజుల రేగలో వేంచేసి యున్న శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ వారి ఆశీస్సులు ప్రతి ఒక్కరి పైన ఉండాలని అన్నారు. ఎంతో మహిమగల అమ్మవారిగా ముత్యాలమ్మ ఇక్కడ ప్రాంత వాసులను కాపాడుతూ వస్తోందన్నారు. సాంప్రదాయ రీతిలో జరుగుతున్న జాతర ఉత్సవాలలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరిపై కరుణా కటాక్షాలు ఆ అమ్మవారు చూపాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు జమ్ము మధుసూదన్ రావు, స్థానిక కార్పొరేటర్ నడిపిల్లి ఆదినారాయణ, జామాన శ్రీనివాసరావు, కనుగుల రాజా తదితరులు పాల్గొన్నారు.

దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు దోహదం

విశాలాంధ్ర - విజయనగరం రూరల్ : మండు టెండల్లో కార్యార్థులై జిల్లా కేంద్రానికి వచ్చే వారికి దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతగానో దోహద పడతాయని నగర కమిషనర్ మల్లయ్య నాయుడు పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని మయూరి హోటల్ జంక్షన్ వద్ద రోటరీ ప్రధాన క్లబ్ ఏర్పాటుచేసిన మజ్జిగ చలివేంద్రాన్ని ఆయన ప్రారం భించారు. ఈ సందర్భంగా కమిషనర్ మల్లయ్య నాయుడు మాట్లాడుతూ రోజురోజుకీ పెరుగుతున్న ఉష్ణోగ్రతలు కారణంగా అత్యవసర పనిమీద తిరుగుతున్న వారికి వడదెబ్బకు గురి కాకుండా పట్టణంలోని స్వచ్ఛంద సంస్థలు ఒక్కొక్కరు ఒక్కొక్క ప్రాంతంలో, కూడలిలో మజ్జిగ చలివేంద్రాలను ఏర్పాటు చేసి పాదచారులకు, వాహన చోధకులకు అండగా నిలవాలని పిలుపు నిచ్చారు. రోటరీ ప్రధాన క్లబ్ అధ్యక్షురాలు డాక్టర్ కృష్ణ శాంతి ఆధ్వర్యంలో ప్రారంభించిన ఈ మజ్జిగ చలివేంద్రం ద్వారా మంగళవారం వందల మందికి మజ్జిగను ఉచితంగా పంపిణీ చేశారు. రోటరీ ద్వారా ఈ మజ్జిగ చదివేంద్రాన్ని కొద్ది రోజులు ఎండ వేడిమి తగ్గేవరకు కొనసాగిస్తామని అధ్యక్షురాలు డాక్టర్ కృష్ణ శాంతి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ కమ్యూనిటీ సర్వీసెస్ డైరెక్టర్ డాక్టర్ కే తిరుమల ప్రసాద్, క్లబ్ కార్యదర్శి నీతవిజ్వాని, డాక్టర్ వెంకటేశ్వరరావు తోపాటు క్లబ్ ప్రతినిధులు పలువురు పాల్గొన్నారు.

నిర్మానుష్యంగా మారిన ప్రధాన రహదారులు

విశాలాంధ్ర - మెంటాడ : ఉదయం పది గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు మండే ఎండలకు రహదారులన్నీ నిర్మానుష్యంగా మారాయి. ఎంతో అత్యవసర పరిస్థితి అయితే తప్ప ప్రజలు బయటకు రాలేని పరిస్థితి ఏర్పడింది. నిత్యము ఆటోలు, ఆర్టీసీ బస్సులు, ద్విచక్ర వాహనదారులు, పాదచారులు, లారీలుతో రద్దీగా ఉండే ప్రధాన రహదారులన్నీ గత వారం రోజులుగా నిర్మానుష్యంగా మారాయి. ఎంతో అత్యవసర పరిస్థితి అయితే తప్ప ప్రజలు బయటకు రాలేని పరిస్థితి ఏర్పడింది. ఒకపక్క విద్యుత్ కోత, మరోపక్క చెట్లు లేక ప్రజలు, ముఖ్యంగా చంటి పిల్లలు, గర్భిణీలు, బాలింతలు ఇళ్లల్లో ఉండలేక, బయటకు రాలేక నానా అవస్థలు పడుతున్నారు. విద్యుత్తు ఒకవేళ ఉన్నప్పటికీ బాగా లో వోల్టేజ్ సమస్య మరో పక్క పట్టి పీడిస్తుంది. వృద్ధులు, గర్భిణీలు బాలింతలు, రోగులు నరకయాతన అనుభవిస్తున్నారు. మరొక వారం రోజులపాటు ఎండలు ఇలాగే ఉంటే ప్రాణాలు గాలిలో కలిసిపోతాయని ప్రజల నుంచి ఆరోపణలు వినిపిస్తున్నాయి. జూన్ మొదటి వారం నుంచి వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నప్పటికీ వాతావరణ శాఖ అధికారులు కూడా అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. ఇదే విధంగా కొనసాగితే ఆరోగ్యపరంగానే కాకుండా ఆర్థిక పరంగా కూడా అనేక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని ప్రజలు ఆవేదన చెందుతున్నారు.

బహుజన సమాజ్ పార్టీ నుంచి బోను కృష్ణ నామినేషన్ దాఖలు

విశాలాంధ్ర - శృంగవరపుకోట : బహుజన సమాజ్ పార్టీ నుంచి బోను కృష్ణ మంగళవారం నామినేషన్ పత్రాలను దాఖలు చేశారని ఎన్నికల రిటర్నింగ్ అధికారి పి.మురళీకృష్ణ తెలియజేశారు. కాగా బోను కృష్ణ ఎస్సీ నాయకునిగా అనేక పోరాటాల్లో పేదల పక్షాన పాల్గొన్నారు. బోను కృష్ణ వెంట పలువురు బీఎస్పీ నేతలు పాల్గొన్నారు.

ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : పట్టణంలో రింగురోడ్డు వద్ద ఉన్న నారాయణ పాఠ శాల పైడితల్లి భవన్ లో మంగళవారం 5వ తరగతి నుండి 6వ తరగతికి వెళ్తున్న విద్యార్థులకు "గ్రాడ్యుయేషన్ డే" కార్యక్రమాన్ని నిర్వహించారు దీనికి ముఖ్య అతిథులుగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రభావతిదేవి, పాఠశాల ప్రైమరి కో. ఆర్డినేటర్. దమయంతి, పాఠశాల వైస్ ప్రిన్సిపల్ జయశ్రీ, సిటి ఎస్ సి ఆర్ ఐనారు నవీన్ విచ్చే సారు. పాఠశాల 5వ తరగతి విద్యార్థులకు తరువాత తరగతులనులో ఎలా ఉండాలో, విద్యార్థుల ప్రతిభను ఎలా మెరుగుపరచుకోవాలో తెలియజేసారు. సాంస్కృతిక కార్యక్రమాలతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి విద్యార్థుల ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది ఆనందంగా పాల్గొన్నారు.

మున్సిపల్ రోడ్డు, కాలువల్లో చెత్త వేస్తే కఠిన చర్యలు : మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి

విశాలాంధ్ర - బొబ్బిలి : పట్టణ ప్రజలు పారిశు ధ్యం మెరుగుకు మున్సిపల్ రోడ్డు, కాలువల్లో విచ్చల విడిగా చెత్తను వేస్తే కఠిన చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి హెచ్చరించారు. మంగళవారం మున్సిపల్ కమిషనర్ ఎల్ రామలక్ష్మి క్షేత్ర స్థాయి పరిశీలనలో భాగంగా మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్లు, టౌన్ ప్లానింగ్ అధికారి వర ప్రసాద్, ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్, పర్యా వరణ ఇంజనీర్, వార్డ్ ఎమినిటీ సెక్రటరీ, వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీలతో మల్లమ్మపేట, ఆర్.టి.సి. కాంప్లెక్స్ రోడ్డు మరియు కోటి చెరువు ఏరియాలలో పర్యటించారు. మల్లమ్మపేటలో ఇంటింటి చెత్త సేకరణ పరిశీలించి తడి, పొడి చెత్తలను శాగ్రిగేషన్ చేయు టను పారి శుధ్య కార్మికులను అడిగి తెలుసుకున్నారు. డ్రైన్లను డీసిల్టేషన్ చేయాలని మరియు ఖాళీ స్థలములలో చెత్తలను ఏరివేయించాలని ఆదేశించారు. ఆర్.టి.సి. కాంప్లెక్స్ వద్ద ఖాళీ స్థలములో నీరు పేరుకుపోయి దోమలు ఉండటంతో వారికి నోటీసు జారీ చేయాలని ఆదేశించారు. కోటి చెరువు వద్ద చెత్తలు వేస్తున్న వారిని గుర్తించి జరిమానాలు విధించాలని, చెత్తలు వేయకుండా చూచుటకు అక్కడ బ్యానర్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

గిరిజనులకు చెందిన సుమారు 20 ఎకరాల్లో జీడి తోటలు దగ్ధం

ఆదుకోవాలని గిరిజనులు విజ్ఞప్తి

విశాలాంధ్ర - శృంగవరపుకోట : ఎస్.కోట మండలం లోని మూల బొడ్డవర పంచా యతీ లచ్చన్న దొర పాలెం గిరిజన రైతులకు చెందిన సుమారు 20 ఎకరాల జీడి మామిడి తోటలు మంగళవారం అగ్నికి ఆహుత య్యాయి. గ్రామస్తు లందరూ అక్కడకు చేరుకొని కొద్ది గొప్పో మంటలు ఆర్పడం జరిగిందని, ఎస్.కోట అగ్ని మాపక కేంద్రానికి తెలియపరిస్తే సకాలంలో రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా అగ్నిప్రమాదంలో జీడి తోట లను నష్ట పోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాల్సిందిగా ఆదివాసి గిరిజనులు, గిరిజన సంఘం సభ్యులు విజ్ఞప్తి చేశారు.

వేపాడ మండలంలో జరిగే అగ్నిప్రమాదానికి వెళ్లాం : ఫైర్ ఆఫీసర్ మదీనా..

ఎస్.కోటలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటనలో నిబంధనలు మేరకు వాహనంతో పాల్గొన్నాం. ఆ వెంటనే వేపాడ మండలం నుంచి అగ్నిప్రమాదం జరుగుతోందని ఫోన్ వచ్చింది. వెంటనే వాహనంతో వెళ్లాం. అక్కడ ఉండగానే ఎస్.కోట మండలంలో జీడీ తోటలకు మంట లు వ్యాపించాయని ఫోన్ రాగానే.. వెంటనే కొత్త వలసలోని అగ్నిమాపక శాఖ సిబ్బందికి సమాచారం ఇచ్చాము. వారు అదే సమయంలో కొత్తవలస మండలంలో జరిగిన అగ్నిప్రమాదం ఆర్పడానికి వెళ్లారని సమాధానం వచ్చింది. మేము వేపాడ నుంచి వస్తూనే ఎస్.కోట మండలంలో అగ్ని ప్రమాద స్థలానికి వెళ్లి మంటలు ఆర్పేందుకు వెళ్లినట్టు ఫైర్ ఆఫీసర్ షేక్ మదీనా వివరణ ఇచ్చారు.

మీలో ఒక్కడిగా..మీ కోసం వస్తున్నా.. ఆలోచించి ఓటు వేయండి..

ఓటర్లకి విజ్ఞప్తి చేస్తున్న.. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి బొబ్బిలి శ్రీను.. నేడు నామినేషన్ దాఖలు..

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : 'నేనొక సాధారణ రైతు కుటుంబం నుంచి వచ్చాను. ప్రజల సాధక బాధలను దగ్గరగా చూశాను. మీలో ఒకడిగా మీ కోసం వస్తున్నా. మన యువత భవిష్యత్ కోసం కంకణం కట్టుకుని వస్తున్నా. పార్లమెంట్ లో సామాన్య ప్రజల గొంతు వినిపించాలని పోటీ చేస్తున్నా. విజ్ఞతతో అలోచించి హస్తం గుర్తుపై ఓటు వేసి నన్ను గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నాను..' అంటూ విజయనగరం పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బొబ్బిలి శ్రీను ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం నగరంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఇండియా కూటమి భాగస్వామ్య పార్టీలైన సిపిఐ, సిపిఎం పార్టీల జిల్లా నాయకులతో కలిసి బొబ్బిలి శ్రీను మాట్లాడారు. మొన్నటి వరకు ఈ ప్రాంతానికి ఎంపీగా చేసిన వ్యక్తి ఈ ఐదేళ్లలో 20 శాతం మంది ప్రజలకి కూడా తెలియదని విమర్శించారు. అలాగే ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా పోటీ చేయబోతున్న వ్యక్తి కూడా రేపటి రోజున ప్రజలకు దూరంగానే ఉంటాడనేది ప్రజలు గమనించాలని కోరారు. ఈ ఇద్దరిలో ఎవరికి ఓటు వేసినా అది ప్రత్యక్షంగా, పరోక్షంగా బీజేపీ కే చేరుతుందన్నారు. ఈ రాష్ట్రానికి ప్రత్యేక హెూదా రావాలన్నా, రాష్ట్ర అభివృద్ధి జరగాలన్నా, యువతకు ఉపాధి ఉద్యోగాల కల్పన జరగాలన్నా అది కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని ఇండియా కూటమి వల్లే సాధ్యమని బొబ్బిలి శ్రీను స్పష్టం చేశారు. ఈ దేశానికి రాహుల్ గాంధీ-ఖర్గే నాయకత్వం అవసరమని, అదేవిధంగా 2004 నుంచి సంక్షేమ అభివృద్ధి పాలనను అందించి రాష్ట్ర రాజకీయ పరిపాలనా ముఖ చిత్రమే మార్చేసిన మహా నేత వైఎస్ రాజ శేఖర్ రెడ్డి ఆశయాల వారసురాలు వైఎస్ షర్మిలా రెడ్డి నాయకత్వం ఈ రాష్ట్ర భవిష్యత్ కి అవసరమని అన్నారు. పార్లమెంట్ లో మన జిల్లా ప్రజా సమస్యలను లేవనెత్తి, వాటి పరిష్కారం కోసం కృషి చేసే దిశగా తనకు ఈ అవకాశం లభించిందని అన్నారు. ఈ జిల్లా ప్రజలు, ముఖ్యంగా యువతకు విద్యా, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు రాలంటే కాంగ్రెస్ పార్టీ మళ్ళీ రాష్ట్రంలో అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని, ఆ దిశగా ప్రజలు ఆలోచించాలని, తమ తలరాతలు మార్చుకునే ఓటు అనే ఆయుధం ప్రజల చేతుల్లోనే ఉందని, హస్తం గుర్తు పై ఓటు వేసి ఇండియా కూటమిలోని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తనకు ఓటు వేసి గెలిపించాలని బొబ్బిలి శ్రీను కోరారు. ఈ సందర్భంగా ప్రెస్ మీట్ లో మాట్లాడిన సీపీఐ, సిపిఎం నాయకులు పి కామేశ్వరరావు, సూర్యనారాయణ, ఒమ్మి రమణ తదితరులు బీజేపీ పాలనను దుయ్యబట్టారు. మోదీ ప్రభుత్వం మళ్ళీ వస్తే అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చేసి, ప్రజా స్వామ్యాన్ని కూనీ చేసి, మతం పేరుతో విధ్వంసం చేస్తాడని ధ్వజమెత్తారు. దేశ సంపదను కొల్లగొట్టి అదానీ, అంబానీల కాళ్ళ దగ్గర దేశ ప్రజలు మోకరిల్లేలా చేశాడని ఆక్షేపించారు. బడుగు బలహీన వర్గాల భవితవ్యం కాంగ్రెస్ నేత్రుత్వంలోని ఇండియా కూటమి చేతుల్లోనే ఉందని అన్నారు. వామ పక్ష పార్టీలుగా తమ మద్దతు విజయనగరం జిల్లాలో 7 అసెంబ్లీలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థులతో పాటు, పార్లమెంట్ అభ్యర్థి బొబ్బిలి శ్రీనుకి ఉంటుందన్నారు. అతడి గెలుపు కోసం కృషి చేస్తామని ఈ సందర్భంగా వామ పక్ష పార్టీల నేతలు ప్రకటించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్, వామ పక్ష పార్టీల నేతలు డోల శ్రీనివాస్ రావు, జమ్ము ఆదినారాయణ, శ్రీనివాస్, బుగత అశోక్ తదితరులు పాల్గొన్నారు.

నేడు శ్రీను నామినేషన్ : విజయనగరం పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బొబ్బిలి శ్రీను బుధవారం నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఉదయం 9 గంటలకు ఉత్తరాంధ్ర ఇలవేల్పు పైడితల్లి అమ్మ వారి ఆలయ దర్శనం అనంతరం శ్రీను జిల్లా కలెక్టరేట్లో నామినేషన్ వేయనున్నారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రేణులతో పాటు సిపిఐ, సిపిఎం పార్టీల నాయకులు, శ్రీను అభిమానులు పాల్గొననున్నారు.

వైసీపీ ఇంటింటి ప్రచారం

విశాలాంధ్ర - చీపురుపల్లి : చీపురుపల్లి మండలం, చీపురుపల్లి పట్టణ పరిధిలో కొత్త గవిడివీధిలో ఇంటి ఇంటికి తిరిగి గ్రామంలో వైస్సార్సీపీ ఎన్నికల ప్రచారంలో అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలిచిన సీఎం జగన్‌కి ప్రజలందరూ మద్దతు ఇవ్వాలని చీపురుపల్లి మండల పార్టీ అధ్య క్షులు ఇప్పిలి అనంతం, చీపురుపల్లి మండల జడ్పీటీసీ ప్రతినిధి, జిల్లా వైస్సార్ పార్టీ కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మే 13వ తారీఖున జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తుపై ఓట్ వేసి జగన్మోహన్ రెడ్డి గారిని మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించేందుకు ప్రతి ఒక్కరు ఆశీర్వదించాలని కోరారు. చీపురుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులుగా శ్రీ బొత్స సత్యనారాయణ గారు, విజయనగరం పార్లమెంట్ సభ్యులుగా శ్రీ బెల్లాన చంద్రశేఖర్ గారు వైస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేయుచున్నారు కావున మీ రెండు ఓట్లును ఒకటి ఎమ్మెల్యేకు, మరొకటి ఎంపీకు ఫ్యాను గుర్తుపై వేసి అఖండ మెజార్టీతో గెలిపించమని ప్రతి ఒక్కరినీ కోరారు. ఈ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల ప్రజల జీవన విధానంలో మార్పు రావాలన్న, వారి ఆర్థిక పరిస్థితి అభివృద్ధి చెంది మహిళలు సమాజంలో గౌరవ ప్రధంగా జీవించాలన్న, బడుగు బలహీన వర్గాల పిల్లలు ఉన్నత చదువులు చదువుకొని వారి జీవన విధానం లో మార్పు రావాలన్న ఈ రాష్ట్రంలో అవ్వా తాతలు, వికలాంగులు,వితంతువులుకు మళ్ళీ వాలంటీర్ ల ద్వారా ఇంటి ఇంటికి పెన్షన్ లు తీసుకుని వచ్చి ఇవ్వా లంటే మళ్ళీ జగన్మోహన్ రెడ్డి గారిని ముఖ్యమంత్రిని చెయ్యాలని కోరారు, ప్రజలు అందరూ ప్రజా సంక్షేమ పాలన అందించిన జగన్మోహన్ రెడ్డి గారిని మళ్ళీ ముఖ్యమంత్రి ని చేసుకోవాలని కోరారు, ఈ దేశం లో ఏ రాష్ట్రంలో లేని విదంగా అవ్వా తాతలకి, వికలాంగులకు,వితంతువులకు పెన్షన్ డబ్బులు ఇంటికి వాలంటీర్ వ్యవస్థ తీసుకుని వెళ్లి ఇస్తుంటే, వాళ్ళ మీద చంద్రబాబు నాయుడు, వాళ్ళ తొత్తులు ఎలక్షన్ కమిషన్ కి కంప్లెయింట్ పెట్టి వాలంటీర్ వ్యవస్థను ఇంటి ఇంటికి పెన్షన్ లు పంపిణీ ని అడ్డుకున్న దూర్మార్గుడు చంద్రబాబునాయుడు అని అన్నారు, మళ్ళీ జగన్మోహన్ రెడ్డి అధికారం లోకి వచ్చిన వెంటనే జులై నెల నుంచి ఇంటి ఇంటికి వాలంటీర్ ల ద్వారా పెన్షన్లు పంపిస్తామని తెలిపారు. ఈ రాష్ట్రం లో అవినీతి లేకుండా పార్టీలకు అతీతంగా ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందాలంటే మళ్ళీ జగన్మోహన్ రెడ్డి గారిని ముఖ్యమంత్రి చెయ్యాలని కోరారు. చీపురుపల్లి నియోజకవర్గం దశ దిశ మార్చి అన్ని విధాలుగా ప్రజలకు కావలిసిన మౌలిక సదుపాయాలు కల్పించి చీపురుపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చెందిన నియోజకవర్గాల పక్కన నిలబెట్టి నిత్యం ప్రజల కష్ట సుఖాల్లో అండగా నిలబడుతున్న అభ్యర్థులు బొత్స సత్యనారాయణ గారిని, బెల్లాన చంద్రశేఖర్ గారిని ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి చీపురుపల్లి నియోజకవర్గం నుంచి మంచి మెజార్టీతో గెలిపించండి అని కోరారు ఈ ప్రచార కార్యక్రమం లో జడ్పీటీసీ ప్రతినిధి,వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, వార్డ్ మెంబర్స్ అంబటి లోకేష్, తమ్మిన శేఖర్, వార్డ్ మెంబర్ గవిడి సురేష్ వైస్సార్ పార్టీ నాయకులు పాండ్రంకి తిరుపతి, చిక్కాల గోపి, ఉరిటి రమణ, బొంతు తిరుపతి, కోసూరు సుధాకర్, సురేష్, శ్రీను, సీతారామ్, పెద్రాజు, తిలక్, భాస్కర్, బుంగ సంతోష్, నాగచైతన్య తదితరులు పాల్గొన్నారు.

ఎన్డీఏ ఎమ్మెల్యే అభ్యర్థిగా బేబీనాయనకు ఎన్నికల బీఫారం

విశాలాంధ్ర - బొబ్బిలి : 2024 సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా నియోజక వర్గానికి సంబంధించి బిజెపి జనసేన టిడిపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎన్నికల బరిలో దిగుతున్న ఆర్‌విఎస్‌కే రంగారావు (బేబినాయన)కి జాతీయ పార్టీ అధ్యక్షులు నారాచంద్రబాబు నాయుడు మంగళవారం బీఫారం అందజేశారు.

ఎన్నికల డీడీఓకు అందుబాటులో ఉండాలి

విశాలాంధ్ర - వేపాడ : సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఎన్నికల కమీ షన్ ఆదేశాల మేరకు ఎన్నికల నిర్వ హిస్తున్న డిడిఓకు మండలం లో గల ఉపాధ్యాయ సిబ్బంది అందుబాటులో ఉండాలని, మండల విద్యాశాఖ అధికారులు జి. జగదీశ్వరరావు, పి బాల భాస్కర రావులు సూచించారు. మండల కేంద్రంలో గల మండల విద్యా వనరుల కేంద్రంలో మండల విద్యాశాఖ అధికారులు జి.జగదీశ్వరరావు, పి.బాల భాస్కరరావు సారధ్యంలో మండలంలోని ప్రధానో పాధ్యాయులతో మంగళవారం సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ ఎలక్షన్ సందర్భంగా ఉపాధ్యాయులందరూ డి.డి.ఓకు అందు బాటులో ఉంటూ,ఎప్పుడు ఏ సమావేశం జరిగినా హాజరు కావలసిందిగా వారిరువురు తెలిపారు.అలాగే వేసవి సెలవుల్లో నిర్వహించే ఉయ్ లవ్ రీడింగ్ అనే కార్యక్రమాన్ని విద్యార్థులు సద్వినియోగ పరుచుకొనేలా ఉపాధ్యాయులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా ఎన్రోల్మెంట్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించి బడి ఈడి పిల్లలందరినీ పాఠశాలలో చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.అలాగే పాఠశాలను విడిచి వెళ్లే విద్యార్థుల యొక్క వివరాలు రిజిస్టర్లో నమోదు చేసుకోవాల్సిందిగా సూచించారు. అలాగే శతశాతం జి.ఆర్ లక్ష్యంగా పనిచేయాలని ఉపాధ్యాయుకు సూచనలు సలహాలు అందించారు.ఈ సందర్భంగా పాఠశాలలో ఉన్నటువంటి మౌలిక వసతులు ఆర్‌ఓ ప్లాంట్, ఐఎఫ్ఎస్పి స్మార్ట్ టీవీస్, టాయిలెట్స్, రన్నింగ్ వాటర్ వంటి వాటిపై ఎప్పటికప్పుడు ప్రత్యేక శ్రద్ధతో ఉంటూ ఆయా ఎండిఎం ఏజెన్సీ వారి పరిరక్షణలో ఉంచాలని తగు సూచనలు ఇచ్చారు. ఈ సమావేశంలో అన్ని స్కూల్ కాంప్లెక్స్‌ల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

బహుజన సమాజ రాజ్య స్థాపనే బీఎస్పీ లక్ష్యంగా

బిఎస్పీ అన్ని స్థానాల్లో పోటీ చేస్తోంది.. బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి సోము రాంబాబు.. ఎంపీ అభ్యర్థిగా పీరుబండి ప్రకాష్ రావు నామినేషన్

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : భారత రాజ్యాంగం ప్రమాదంలో పడిందని, దాన్ని కాపాడుకోవాల్సిన తక్షణ కర్తవ్యం ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం, క్రిస్టియన్ మైనార్టీలైన బహుజ నులంద రిపైనా ఉందని బిఎస్పీ రాష్ట్ర కార్యదర్శి సోము రాంబాబు పిలుపునిచ్చారు. అందుకే బహుజన సమాజ రాజ్య స్థాపనే లక్ష్యంగా బిఎస్పీ రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాల్లో పోటీ చేస్తుందని రాంబాబు స్పష్టం చేశారు. మంగళవారం విజయనగరం పార్లమెంట్ నియోజకవర్గం బిఎస్పీ అభ్యర్థిగా పీరుబండి ప్రకాష్ రావు నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టరెట్ కూడలిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద వారు మీడియాతో మాట్లాడారు. ఈ దేశంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల రక్షణ కోసం బహుజన సమాజ్ పార్టీ పని చేస్తోందన్నారు. భారత రాజ్యాంగ పీఠక ఆధారంగా మాన్యశ్రీ కాన్షిరాం ఈ బహుజన సమాజ్ పార్టీను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అటువంటి భారత రాజ్యాంగంను మార్పు చేసే కుట్ర జరుగుతోందని, మార్పు జరిగితే ఈ దేశంలోని బహుజనులు అంతా తమ భవిష్యత్ ను కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేశారు. పరమత సహనం అనే పునాదుల మీద నిర్మించిన భారత రాజ్యాంగం వల్ల భారత దేశానికి ప్రపంచ దేశాల్లో గొప్ప పేరొచ్చిందని గుర్తు చేశారు. అటువంటి రాజ్యాంగంను మార్చి మత పరమైన దేశంగా భారత్ ను మార్చాలనే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో కుటుంబ పాలన సాగుతోందని, దాని వల్ల కొందరు మాత్రమే పాలకులు గాను, మిగిలిన వారు సామాన్యులుగా మిగిలి పోతున్నారని, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ లో రెండు కుటుంబాలే పాలన చేస్తున్నారని, మేధావులు, విద్యావంతులు వంటి వారు సైతం సామాన్యులుగానే మిగిలిపోతున్నారని అన్నారు. కనీసం సామాజిక స్పృహ లేని వాళ్ళు డబ్బుతో పాలకులై మంత్రులుగా చాలామణి అవుతూ తమ కుటుంబ అభివృద్ధిని చూసుకుంటున్నారని, ఇటువంటి పరిస్థితి మన జిల్లాలోనే కనిపిస్తుందని, ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని కోరారు. తాను ఉన్నత విద్యా వంతుడునని, అడిషనల్ ఎస్పీ గా రిటైరైన తాను అడ్వకేట్ గా కూడా పని చేస్తున్నానని ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి పీరుబండి ప్రకాష్ రావు ప్రజలకు వివరించారు. బీఎస్పీ పార్టీ ఎన్నికల గుర్తు ఏనుగు పై ఓటు వేసి తనను ఎన్నికల్లో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. విజయనగరం అసెంబ్లీ స్థానానికి తాను 25న నామినేషన్ వేయనున్నట్లు సోము రాంబాబు తెలిపారు. బుధ వారం బొబ్బిలి, 25న గజపతినగరం స్థానాల్లో నామినేషన్ వేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఎచ్చర్ల నుంచి గంటానా రామారావు, చీపురుపల్లి నుంచి ఆర్జి శివ ప్రసాద్, నెల్లిమర్ల నుంచి తేజారాణి, రాజాం నుంచి బొత్సా బుద్ధుడు మాస్టారు నామినేషన్ దాఖలు చేశారని తెలిపారు. అన్ని స్థానాలోనూ పోటీ చేస్తున్న బిఎస్పీ అభ్యర్థులను గెలిపించాలని అయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ నాయకులు, రిటైర్డ్ తహసీల్దార్లు కే సోములు, సన్యాసప్పడు, రామప్పడు, రాష్ట్ర నాయకులు కేవీ రమణ, జిల్లా నాయకులు ఆర్జి పైడిరాజు తదితరులు పాల్గొన్నారు

పది పరీక్షల్లో మెరిసిన కేజీబీవీ విద్యార్థినులు

హర్షం వ్యక్తం చేసిన విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయ సిబ్బంది



విశాలాంధ్ర - వేపాడ : మండల కేంద్రమైన వేపాడ శివారు బక్కు నాయుడుపేటలో గల కస్తూరిబా గాంధీ బాలికల ఆశ్రమ పాఠశాలలోని 10వ తరగతి విద్యార్థులు 10 ఫలితాల్లో మెరిసి ఆదర్శంగా నిలిచారు.పాఠశాలలోని 36 మంది విద్యార్థినిలు పరీక్షలకు హాజరుకాగా 35 మంది విద్యార్థినిలు ఉత్తీర్ణత సాధించి 97.2శాతం ఉత్తీర్ణతతో విద్యార్థినిలు నిలిచారని పాఠశాల ప్రత్యేక అధికారి కిరణ్మయి తెలిపారు. పాఠశాలకు చెందిన బి.నీరజ అనే విద్యార్థిని 567 మార్కులు సాధించి ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించగా, ఎస్ సుజాత 564 మార్కులతో ద్వితీయ శ్రేణిలో నిలవగా. ఎన్.హిమబిందు, 560 మార్కులు సాధించి తృతీయ స్థానంలో నిలిచారు. అలాగే కేజీబీవీ పాఠశాల విద్యార్థినిలు సాధించిన ఫలితాల పట్ల విద్యార్థినిల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తున్నారు. అలాగే విద్యార్థినిలకు పాఠశాల ఉపాధ్యాయ సిబ్బందికి పాఠశాల ప్రత్యేక అధికారిని కిరణ్మయి అభినందనలు తెలియజేశారు.

వంగర ఏఎన్ఎం విశాలాక్షికి సేవారత్న అవార్డు

విశాలాంధ్ర - వంగర : మండలకేంద్రం వంగర గ్రామ సచివాలయ ఏఎన్ఎం బొత్స విశాలాక్షి సేవారత్న అవార్డును భూ హూరించారు. ఈమె కరోనా సమయంలో అందించినటు వంటి సేవలకు గుర్తింపుగా మదర్ తెరిసాఫౌండేషన్ వారు సేవా రత్న అవార్డును ప్రకటించి అందజేశారు.